క్లుప్తంగా

పనులు సకాలంలో పూర్తి చేయాలి


పనులు పరిశీలిస్తున్న కమిషనర్

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న డంప్‌యార్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ సూచించారు. శనివారం ఆయన డంప్ యార్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ.. సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది సల్లమురళీ ఉన్నారు.

బీఎల్‌ఓలకు ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న సిబ్బంది

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా బీఎల్‌ఓలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ మేరకు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలను ఎంపిక చేసి, మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో పాల్గొంటారని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శ్వేత, సుచిత్ర, చైతన్య, బీఎల్‌ఓలు సునీత, లక్ష్మీనర్సమ్మ, భార్గవి పద్మ సుధా, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలి


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్: పద్మశాలీ కేలండర్‌ను జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జయరాములు శనివారం నర్సాపూర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి వెంకట్‌నారాయణ, ఆయా గ్రామాల పద్మశాలి సంఘాల నాయకులు ప్రభాకర్, వెంకటేశం, అర్జున్, రాములు, నర్సింలు, పద్మనాభం, కుమార్, శివశంకర్, పెంటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని లేఅవుట్‌లపై చర్యలు


హద్దురాళ్లను తొలగిస్తున్న సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): అనుమతి లేని లేఅవుట్‌లపై చర్యలు తప్పవని ఎంపీఓ రియాజుద్దీన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోళపల్లి వద్ద అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో ప్లాట్ల హద్దురాళ్లను గ్రామ కార్యదర్శి కమల, సర్పంచ్ లక్ష్మీనర్సింలుతో కలిసి తొలగించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లే అవుట్‌ల్లో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయొద్దని ఆయన సూచించారు.

శ్రీనివాస చికెన్ కంపెనీకి నేషనల్ ఫుడ్ సేఫ్టీ అవార్డు

కొడిపల్లి(నర్సాపూర్): కొడిపల్లి మండలంలోని తునికి (వెంకట్రావ్‌పేట) శివారులోగల శ్రీనివాస ఫాం చికెన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు 2022 సంవత్సరానికి గాను నేషనల్ ఫుడ్ సేఫ్టీ అవార్డు వచ్చినట్లు కంపెనీ జనరల్ మేనేజర్ సామ్యూల్, ఐటీ మేనేజర్ వెంకట్‌రెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల సీపీపీ(సర్టిఫైడ్ ప్రొటెక్షన్ ప్రొఫెషనల్), సీఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య), ఎఫ్ఎస్ఎస్ఏఐ(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అవార్డుల ఎంపిక నిర్వహించారు. ఇందులో శ్రీనివాస ఫాం చికెన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు ఉత్తమ అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 19న ఢిల్లీలో ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈఓ జీన్ కార్కడ, సీనియర్ డైరెక్టర్ పంకజ్ మెహతా, స్వామినాథన్‌లు కంపెనీ జీఎం సామ్యూల్‌కు అవార్డును అందజేశారన్నారు. సామ్యూల్ మాట్లాడుతూ.. 2017లో తునికి వద్ద ఈ ప్లాంట్‌ను ఇంటర్నేషనల్ ఎగ్ కమిషన్, శ్రీనివాస ఫార్మ్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ సురేష్ చిట్టూరి జీ ఏర్పాటు చేశారన్నారు. అతి తక్కువ సమయంలో దేశంలోనే ఉత్తమ ఇండస్ట్రీగా అవార్డు దక్కడ ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మాఘ స్నానాలకు పోటెత్తిన భక్తులు


పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్ ఆలయ కోనేటిలో స్నానాలు చేస్తున్న భక్తులు

మెదక్ రూరల్: జిల్లా వ్యాప్తంగా మాఘ అమావాస్యను పురస్కరించుకొని భక్తులు శనివారం ఆలయాల వద్ద నున్న తీర్థాల్లో, నదుల్లో స్నానాలు ఆచరించారు. జనమే జయ మహారాజు సర్పయాగం చేసిన ప్రదేశం, గరుడ గంగా మంజీరా తీరాన గల విభూది గుండంలో భక్తులు మాఘ అమావాస్య స్నానాలు ఆచరించారు. మండలంలోని పేరూరు శివారులోని సరస్వతీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంజీర నదీ స్నానాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజమౌలిశర్మ, మహేశ్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలోని శ్రీ గురు మదనానంద స్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి తుక్కాపూర్ సమీపంలోని మంజీరా నది నుంచి తీసుకొచ్చిన జలాలతో ఆశ్రమంలోని మహా శివలింగానికి అభిషేకం, పుష్పాలతో పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సమీపంలోని మంజీరా నదిలో స్నానమాచరించారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం బగలాముఖీ బాలాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా పూజ కార్యాక్రమాలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడంతో పాటు హోమం చేశారు. కార్యక్రమంలో గ్రామ పురోహితుడు శాస్త్రుల పురుషోత్తమశర్మ, గర్భగుడి ఆలయ నిర్మాణ దాత బోల నర్సింగరావు, ఖాజీపల్లి మాజీ సర్పంచ్ ఆకుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా దేవాలయాల్లో శనివారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగోడ్‌లోని గోకర్ణేశ్వర శివాలయంలో దాత శ్రీధర్ గుప్తా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ శివారులోని మంజీరా నదిలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో ఉన్న చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలోని కోనేటిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


పెద్దశంకరంపేట(మెదక్): స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు


శివ్వంపేట(నర్సాపూర్): హోమం నిర్వహిస్తున్న అర్చకులు


కొల్చారం(నర్సాపూర్): శివలింగానికి అభిషేకం చేస్తున్న మాధవానంద సరస్వతీ


మెదక్ రూరల్: పేరూరు శివారులోని సరస్వతీ ఆలయం వద్ద..

త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలి


నర్సాపూర్:మాట్లాడుతున్న డీఈఓ కార్యాలయ ఏఎస్‌ఓ శశిధర్‌గౌడ్


చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ..

నర్సాపూర్: ఈనెలాఖరు నాటికి మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ (ఏఎస్‌ఓ) శశిధర్‌గౌడ్ సూచించారు. నర్సాపూర్, శివ్వంపేట మండలాల్లో మన ఊరు – మనబడి అమలుతీరుపై శనివారం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సమీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 వరకు పనులన్నీ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంఈఓ బుచ్చానాయక్,మండల పీఆర్ ఏఈ స్వామిదాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మన ఊరు – మనబడి పనులను వేగవంతం చేయాలని జీసీడీఓ, మన ఊరు – మనబడి కార్యక్రమ ప్రత్యేక అధికారి జ్యోతి కోరారు. మండల కేంద్రంలో మనఊరు – మన బడి పనులపై పాఠశాల హెచ్‌ఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, నోడల్ విద్యాధికారి విశ్వనాథం, పీఆర్‌ఏఈ విజయ్‌కుమార్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


తూప్రాన్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్


మనోహరాబాద్(తూప్రాన్): అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి

అంధత్వ నివారణే లక్ష్యం

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తూప్రాన్: ప్రజల అంధత్వ నివారణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, వైద్యాధికారి ఆనంద్, వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగు పథకానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తితో కలిసి పరిశీలించారు. ఎప్పటికప్పుడు రికార్డుల్లో వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, కార్యదర్శులు శ్రీధర్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిష్టయ్య, ఎంపీడీఓ గణేష్ రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కేలండర్‌ల ఆవిష్కరణ**

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో శనివారం సాగర సంఘం 2023 నూతన కేలండర్‌ను జిల్లా కోశాధికారి సాయిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సాయిలు, శ్రీనివాస్, సుధీర్‌కుమార్, శంకర్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు**

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రం కొడిపల్లితో పాటు బూరుగడ్డ, వెంకటాపూర్(ఆర్) తదితర గ్రామాల్లో వైద్యసిబ్బంది పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు ఫరీద, బద్రావతి, మమత వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని సర్పంచ్ మల్లేశ్, బీఆర్‌ఎస్ నాయకుడు రవి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో వేర్వేరుగా లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు, మాజీ ఉప సర్పంచ్ కాళీదాసన్, వార్డు సభ్యులు శ్రీశైలం, రాంచందర్, నాయకులు వెంకటేష్, దుర్గేష్, మురళి, మోతిరాం, అన్వర్ తదితరులున్నారు.

◆ **దుప్పట్ల పంపిణీ**



టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ కార్మికులకు మానవ హక్కుల సంరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కుదిసియా తబ్బసుం ఆదేశాలు మేరకు తరపున శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంరక్షణ సంస్థ కన్వీనర్ అసద్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ యువత జిల్లా కార్యదర్శి నాయికోటి భాస్కర్, సంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ మైనారిటీ ఉపాధ్యక్షులు గులాం అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

అల్లాదుర్గం(మెదక్): మండలంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 23న అల్లాదుర్గం ఎంపీపీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

నేటి నుంచి బంగారమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్ అటవీలో కొలువైన బంగారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దాతల సహాయంతో నూతన ఆలయ నిర్మాణం చేపట్టారు. 22న అమ్మవారి విగ్రహ ఊరేగింపు, 23న బంగారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. ఆలయ నిర్మాణంకు హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ రూ.5 లక్షల విరాళం ఇవ్వడంతో పాటు విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు.

ప్రారంభమైన మల్లన్న జాతర

నర్సాపూర్ రూరల్: మండలంలోని నత్నయపల్లిలో శనివారం మల్లన్న జాతర ప్రారంభించినట్లు నిర్వాహకులు పెద్ద మల్లేశ్, రాములు, చిన్నమల్లేశ్, దుర్గయ్య తెలిపారు. ఇందులో భాగంగా శనివారం గంగకు వెళ్లే కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధ్యాయులపై లాఠీ చార్జ్ సరికాదు


మాట్లాడుతున్న లక్ష్మణ్

చేగుంట(తూప్రాన్): స్పౌజ్ విషయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులపై లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేయడం సరికాదని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వేర్వేరు జిల్లాల్లో పని చేస్తున్న దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులపై లాఠీచార్జ్ చేసి అరెస్టు చేయడం అమానుషమన్నారు. ఈ సమస్యపై పోరాటానికి తపస్ సంఘం మద్దతుగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తపస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, కార్యవర్గ సభ్యుడు రమేశ్, దేవానంద్ ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ

తూప్రాన్: పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో డీఈ రాజేందర్ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ 2023 డైరీ, కేలండర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. మహేందర్‌రెడ్డి, కార్యదర్శి గుండాల రవీంద్ర ప్రసాద్, అధ్యక్షుడు నర్సింలు, స్వామి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటా

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కట్టెలవెంకటాపూర్ గ్రామ శివారులో రాఘవానితండా వాసులకు చెందిన భూమి విషయంలో గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రాఘవానితండా వాసులతో ఇటీవల జరిగిన భూవివాదం విషయంపై సమావేశం నిర్వహించారు. తండా వాసులు గొడవలకు పోకుండా సమస్యను చర్చించి, పరిష్కరించుకోవాలని సూచించారు. గిరిజనుల భూ హక్కుల విషయంపై న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళిపంతులు, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సర్పంచ్‌లు కుంట్ల రామలు, ప్రకాశ్, అనంతరావు,నర్సింలు, ఎంపీటీసీ దత్తు, వీణసుభాష్‌గౌడ్, కోఆప్షన్ యాదుల్‌హుస్సేన్, తండావాసులు రమేశ్‌నాయక్, గోపాల్, లక్ష్మణ్, ఫూల్‌సింగ్, రవి, నెహ్రూనాయక్, సంగమేశ్వర్, నాయకులు మానిక్ రెడ్డి, దేవేందర్, అశోక్, పున్నయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఘనంగా ఎల్లమ్మ జాతర

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎల్లమ్మ జమదగ్ని కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో పాటు ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్‌తో పాటు పలు గ్రామాల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా పోలీసులు శాంతి భద్రతల కోసం బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రామాగౌడ్, గౌడ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


ఎల్లమ్మదేవిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

అంజన్న సన్నిధిలో భక్తుల పూజలు

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రాజు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం సత్యనారాయణస్వామి మండపంలో దంపతులు సామూహిక వ్రతాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, శ్రీవత్సవ్‌శర్మ సిబ్బంది ఉన్నారు.


అంజన్న సన్నిధిలో హోమం చేస్తున్న ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ పూజలు

ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆంజనేయస్వామిని ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

'పేదల పక్షపాతి సీఎం కేసీఆర్'


కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు కేసీఆర్ పేదల కోసం అమలు చేస్తున్నారని, కేసీఆర్ పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మాసాయిపేట మండల కేంద్రంలో మాసాయిపేట, బొమ్మారం, కొప్పులపల్లి గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌గుప్తా, సిద్ధిరాములుగౌడ్, రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఆత్మకమిటీ డైరెక్టర్ రాంచెంద్రంగౌడ్ కుటుంబాన్ని శనివారం రాత్రి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. రాంచెంద్రంగౌడ్ తల్లి రాములమ్మ 5 రోజుల క్రితం మృతి చెందారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీటీసీ సులోచనధర్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమలపూల్‌సింగ్, నాయకులు ఆంజనేయులు, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో మండలంలోని పోతారం గ్రామస్తులకు మత్స్యకారుల లైసెన్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రజిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు మాధవారెడ్డి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొయ్యగుట్ట మల్లన్న జాతర

మెదక్ రూరల్: కొయ్యగుట్టపై సహజసిద్ధంగా వెలిసిన మల్లికార్జునస్వామి, భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ నిత్య పూజలు అందుకుంటున్నాడు. కల్యాణ యోగం, సంతానప్రాప్తి సిద్ధిస్తుండటంతో ఈ ఆలయం కొమురవెల్లి మల్లన్న అంతటి ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఆదివారం అఖండజ్యోతి ప్రజ్వలన, గణపతిపూజ, నవగ్రహపూజ, సహస్ర బిల్వార్చన, యజ్ఞం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మల్లికార్జున స్వామి కల్యాణం నిర్వహిస్తారు. 23న అగ్ని గుండాలు, ఒగ్గు కథ, 24న రుద్రాభిషేకం, ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం బ్రహ్మోత్సవాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఈఓ శశిధర్‌గుప్తా తెలిపారు.


స్వామివారి కోనేరు

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

మెదక్ రూరల్: సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి నాగమాధురి సూచించారు. శనివారం హవేళిఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ గ్రామంలో వ్యవసాయ పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం పొలాలను సందర్శించి, వరిలో కాండం తొలుచు పురుగు నివారణ కోసం కార్టాప్ హైడ్రోక్లోరైడ్, క్లోరోఫైరిఫోస్ పిచికారీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కిషోర్, ఏఈఓ రాకేశ్, రైతులు నాగరాజు, రమేశ్, రవి, భూషణం, నర్సింలు, రాజయ్య తదితరులు ఉన్నారు.


పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి నాగమాధురి